# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 134. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.04.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## రాజస్థాన్‌లోనూ మతమార్పిడి నిరోధక బిల్లు

జైపూర్ :అమృత్ తెలంగాణ: రాజస్థాన్‌లోనూ మత మార్పిడులను నిరోధించే బిల్లును తీసుకొచ్చారు. సోమవారం అంసెబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును భజన్ లాల్ శర్మ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాజస్థాన్ చట్టవిరుద్ధ మతమార్పిడి నిషేధ బిల్లు 2024 (రాజస్థాన్ ప్రోహిబిషన్ ఆఫ్ అన్ లాఫుల్ కన్వర్షన్ ఆఫ్ రిలిజియన్ బిల్లు 2025) ను మంగళవారం అసెంబ్లీలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గజేంద్ర సింగ్ ఖింవ్సార్ ప్రవేశపెట్టారు. గతేడాది అంటే 2024 నవంబర్‌లో ఈ బిల్లు ముసాయిదాను కేబినెట్ ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారం మత మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకున్నవారు దాదాపు రెండు నెలల ముందు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రమంలో తాము మత మార్పిడి చేసుకోవాలని తమ సొంతంగా నిర్ణయం తీసుకున్నామని జిల్లా ఉన్నతాధికారి ముందు ఒప్పుకోవాల్సి ఉంది.ఇందులో ఎవరిబలవంతం కానీ.. ఎవరి ప్రోద్బలంకానీ లేదని తెలుపాలి. అనంతరం మత మార్పిడికి అనుమతి లభిస్తుంది.

## ముఖ్యమంత్రితో సోనూసూద్ భేటీ

అమరావతి :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సినీ నటుడు, 'సూద్ చారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకులు సోనూసూద్ సోమవారం సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'సూద్ చారిటీ ఫౌండేషన్' తరపున నాలుగు ఎమర్జెన్సీ లైఫ్‌సేవింగ్ కోసం అంబులెన్స్‌లు ప్రభుత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు సూదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్యసేవలందించేందుకు వీలుగా అంబులెన్స్‌లు ఇచ్చిన సోనూసూద్‌ను సిఎం చంద్రబాబు అభినందించారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం అత్యవసన వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని సిఎం తెలిపారు. ఈ ఆశయంలో 'సూద్ చారిటీ ఫౌండేషన్' భాగస్వామి కావడం పట్ల సిఎం కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్రంపై యుద్ధమే



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీజేపీపై యుద్ధం ప్రకటించారు. రాష్ట్రానికి ఒక పైసా తీసుకురాని కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజరుకుమార్ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను అడ్డం పెట్టుకుని రాష్ట్రాల సమగ్రతను దెబ్బతీసి, ఆధిపత్యం చెలాయించాలనే కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపిస్తున్నదని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా తెలంగాణపై కేంద్రం వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి రాజకీయాలను పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులిచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామన్నారు. కేంద్ర మంత్రులకు రాష్ట్రాభివృద్ధి పట్టదా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఒంటరి పోరాటం చేస్తారని చెప్పారు. తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే కేటాయించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణతోసహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ చూపిస్తున్న వివక్ష, రాజకీయ కక్షకు బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు ఉంటే కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది గాడిద గుడ్డేనని ఎద్దేవా చేశారు. 'దేశమంటే మట్టి కాదోరు దేశమంటే మనుషులోరు' తెలుగు గేయం వినిపించి తెలుగువారి ఆకాంక్షలకు, తెలుగునేల అభివృద్ధికి మొండిచేయి చూపించారని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసమే అన్నట్టుగా ఉన్నాయన్నారు.

**రాజకీయ అవసరాల కోసమే బడ్జెటా?**

రాజకీయ అవసరాల కోసం బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటూ రాష్ట్రాలను విడదీస్తూ జాతి సమగ్రతను పక్కన పెట్టిందని మహేష్‌కుమార్ విమర్శించారు. బడ్జెట్‌లో దేశ సమ్మిళిత వృద్ధిని కేంద్రం కొంచెం కూడా పట్టించుకోలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు తెలంగాణ పట్ల బీజేపీ కపట ప్రేమను చూపిస్తున్నాయన్నారు. అరకొర కేటాయింపులతో వికసిత్ భారత్ ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. దేశ జీడీపీలో 5.1 శాతం వాటా ఉన్న తెలంగాణకు 2.10 శాతమే తిరిగి వస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో సుమారు రూ.లక్ష వేల కోట్లు వసూలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు తిరిగి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. బడ్జెట్‌లో విభజన చట్టం హామీలకు, మెట్రో రెండో దశకు ఇతర అభివృద్ధి పనులకు కేటాయింపులు శూన్యమన్నారు. సబ్‌కాసాత్, సబ్ కా వికాస్ అని గొప్పలకు పోయే బీజేపీకి దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలు, వారి సమస్యలు కనపడకపోవడం విడ్డూరమన్నారు. 2025-26 బడ్జెట్ కేటాయింపులు చూసి తెలంగాణ ప్రజలు బీజేపీని ఎప్పటికీ క్షమించబోరని చెప్పారు.

**కలిసికట్టుగా పోరాడుతాం**

తెలంగాణ అభ్యున్నతికి రాజకీయాలకతీతంగా ప్రతి తెలంగాణ పౌరుడు ఏకతాటిపైకి రావాల్సిన అవసరముందని మహేష్‌కుమార్ నొక్కి చెప్పారు. కేంద్రం కక్ష పూరిత వైఖరికి నిరసనగా బీఆర్ఎస్, తెలంగాణవాదులు ముందుకు రావాలని కోరారు.

తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా గల్లీ నుంచి పట్టణం వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి, ఆర్థికమంత్రి, తెలంగాణ కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నాలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ గణేష్, ఈర్లపల్లి శంకర్, నాగరాజు, డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్లు మెట్టు సాయికుమార్, మల్‌రెడ్డి రాంరెడ్డి, చల్ల నర్సింహారెడ్డి, రియాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు, మీడియా కమిటీ చైర్మెన్ సామ రాంమోహన్‌రెడ్డి తదితరులున్నారు.

# దర్గాను కూల్చేందుకు వెళ్లిన అఘోరీ.. అడ్డుకున్న పోలీసులు




వేములవాడ:అమృత్ తెలంగాణ: వేములవాడ రాజన్న ఆలయంలోని దర్గాను కూల్చివేస్తానన్న అఘోరీ తన శపథం నెరవేర్చుకోవడంలో విఫలమైంది. ఆలయం వైపు బయలుదేరిన అఘోరీని తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో పోలీసులు ఆపివేశారు. దాంతో దర్గాను కూల్చేవేయాలన్న ఆమె ప్రయత్నం విఫలమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న ఆలయంలోగల దర్గాను కూల్చివేస్తానని ఇటీవల అఘోరీ హెచ్చరించారు. ఫిబ్రవరి 3న రాజన్న సన్నిధికి వస్తానని, దర్గాను కూల్చివేస్తానని అఘోరీ ముందే చెప్పారు.

దాంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వేములవాడ పట్టణానికి నలువైపులా మోహరించారు. జిల్లెల్ల గ్రామం వద్ద ఆమెను అడ్డుకున్నారు.

# అయోధ్య రామమందిరం ప్రధాన పూజారికి బ్రెయిన్ స్ట్రోక్

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య రామమందిరం ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. సత్యేంద్ర దాస్ వయసు 85 సంవత్సరాలు. 1992లో రామ జన్మభూమి వద్ద బాబ్రీ మసీదును కూల్చివేసిన తర్వాత, తాత్కాలిక రామ మందిరానికి పూజారిగా వ్యవహరించారు. ఇటీవల అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలోనూ సత్యేంద్ర దాస్ ప్రముఖ పాత్ర వహించారు. ప్రస్తుతం రామ మందిరానికి ఆయనే ప్రధాన పూజారి. కొన్నాళ్లుగా



షుగర్, బీపీతో బాధపడుతున్న ఆయన నిన్న (ఫిబ్రవరి 2) లక్నోలోని ఓ ఆసుపత్రిలో చేరారు. అయితే, ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆరోగ్యం మరింత క్షీణించింది. అయితే తమ చికిత్సకు సత్యేంద్ర దాస్ స్పందిస్తున్నారని డాక్టర్లు వెల్లడించారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానుకూలంగా మంత్రి పొంగులేటి

ఖమ్మం: అమృత్ తెలంగాణ: జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇండ్ల స్థలాలపై రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరంగా చిక్కులు లేకుండా.. నిపుణుల సలహాతో ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీ రోల్ మోడల్‌గా ఉండేలా చేస్తామన్నారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తనను కలిసి వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులతో మంత్రి చర్చించారు. జుజూబి మాటలు చెప్పనని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, కోడ్ పూర్తయ్యాక జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి తప్పకుండా నిర్ణయం తీసుకుందామన్నారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలున్నారని, వాళ్ల సాధక బాధకాలు తనకు తెలుసు కాబట్టి, ముందుగానే డబ్బులు కట్టించి.. కాలయాపన చేస్తూ మభ్యపెట్టే తీరు నాది కాదని స్పష్టం చేశారు. ఆకలితో అలమటించి, రూపాయి రూపాయి పోగేసుకునే ఏ ఒక్క జర్నలిస్టు డబ్బులు వృథా కావద్దని, ఆ దిశగానే తన ప్రయత్నం ఉంటుందని తెలిపారు. నిపుణుల సూచన మేరకు ముందుకెళ్దామన్నారు. ఏదో ఒక రకంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటి వాటిని పట్టించుకోనని, కాని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధితో ఉన్నానని స్పష్టం చేశారు. కొంతమంది జర్నలిస్టు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేద్దామన్నారు. మంత్రిని కలిసిన వారిలో.. సీనియర్ జర్నలిస్టులు వీ6 బ్యూరో సయ్యద్ ఖదీర్, నవతెలంగాణ బ్యూరో కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, దిశ బ్యూరో సాగర్ దువ్వ, టీవీ 9 బ్యూరో నారాయణ, టీవీ 5 బ్యూరో నాగేశ్వర్‌రావు, సీవీఆర్ టీవీ బ్యూరో ఆవుల శ్రీను, జనం సాక్షి



బ్యూరో కూరాకుల గోపి, ఇండియాటుడే బ్యూరో సంజీవరావు, మహాటీవీ బ్యూరో రామకృష్ణ, 6టీవీ బ్యూరో అయ్యప్ప, పీటీఐ నాగేశ్వర్‌రావు, జనంసాక్షి స్టాఫర్ షేక్ సుభాన్, రాష్ట్రీయ సహారా మొహమ్మద్ ఇంతియాజ్, మున్సిఫ్ బ్యూరో రియాసతుల్లా, అర్షిన్, వీ5 కేవీ, నవతెలంగాణ రిపోర్టర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దిశ రిపోర్టర్లు మూర్తి, అంజెద్ పాష, జీ న్యూస్ రవి, జనంసాక్షి కనకరాజు, సేన నరేష్, ఉప్పలయ్య, లక్ష్మణ్, కెమెరామెన్లు యాకూబ్ పాష, షేక్ ఫయాజ్, అర్షద్, యూసుఫ్, జాకీర్, రంగా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు



వరంగల్ :అమృత్ తెలంగాణ: చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో బీసీ జాక్ జిల్లా అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన 'బీసీల రాజకీయ యుద్ధభేరి' బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీలు ఉద్యమ పంథా మార్చాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. జాట్‌లు చేసిన ఉద్యమంతో వారికి రిజర్వేషన్లు దక్కాయన్నారు. అగ్ర కులాల లెక్కలు లేకున్నా రిజర్వేషన్లు పెట్టి వారికి అమలు చేస్తుంటే కోర్టులు జోక్యం చేసుకోవడం లేదని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తుంటే నిలిపివేస్తున్నాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చైనా బీసీలకు రిజర్వేషన్లను పెంచాలని, లేదంటే సుప్రీంకోర్టు తన నిర్ణయాన్నైనా మార్చుకోవాలని కోరారు. ఐక్యంగా తెగించి పోరాడితే బీసీలకు రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచకపోతే రాష్ట్రం రణరంగమవుతుందని హెచ్చరించారు. ఒకవైపు ఉద్యమం చేస్తూనే మరోవైపు పిల్లల్ని బాగా చదివించాలన్నారు. 75 ఏండ్లలో బీసీ ముఖ్యమంత్రి ఒక్కరూ కాలేదన్నారు.

**తమిళనాడులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడం లేదు : రాజ్యసభ సభ్యులు విల్సన్**

తమిళనాడులో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అమలు చేయడం లేదని రాజ్యసభ సభ్యులు విల్సన్ తెలిపారు. దేశంలో తమిళనాడులో మాత్రమే 69 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని తెలిపారు. 50 శాతం బీసీలకు, 18 శాతం ఎస్సీలకు, 1 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లను అమలు చేస్తున్నామన్నారు. జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2, 3 శాతం జనాభా లేని కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. మనం మేల్కోవాలని, సమయం ఆసన్నమైందని, మీరంతా ఢిల్లీకి వచ్చి కేంద్రానికి హెచ్చరిక చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో బీసీల లెక్క తేలినందున రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా పోరాటం చేయాలన్నారు.

# మహా కుంభమేళా పై జయాబచ్చన్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: మహాకుంభమేళాపై ఎంపీ జయాబచ్చన్ సంచలన ఆరోపణలు చేశారు. తొక్కిసలాటలో మరణించిన వారి మృతదేహాలను నదిలోకి విసిరేసినందున నీరు కలుషితమైందని ఆరోపించారు. కుంభమేళాలో స్నానానికి వచ్చిన వీఐపీ లకు ప్రత్యేక వసతులు కల్పించడం వల్ల బడుగు, బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. మహాకుంభమేళాకు వచ్చిన సామాన్య ప్రజలకు యూపీ సర్కార్ ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. ప్రత్యేక వసతులు కల్పించలేదు. వీఐపీలకు మాత్రం ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసింది. అత్యధికంగా నీళ్లు ఎక్కడ కలుషితమవుతున్నాయంటే అది ప్రయాగ్ రాజ్ లోనే.మృతదేహాలను నదిలో పడేశారు. దీని వల్ల నదుల్లోని నీరు కలుషితమైంది. తొక్కిసలాటలో 30 మంది చనిపోయినాయూపీసర్కార్ కంటితూడుపు చర్యలు చేపట్టింది. మహాకుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్యను ప్రభుత్వం వెల్లడించారు. కుంభమేళాలో ఏర్పాట్లపై ఎవరూ మాట్లాడటం లేదు. అని జయాబచ్చన్ వ్యాఖ్యానించారు. జయాబచ్చన్ కామెంట్స్ పై సోషల్ మీడియాలో నెటిజన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



# తెలంగాణకు 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న రాష్ట్రానికి తెచ్చిన నిధులు మాత్రం గుండుసున్నా..

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు, ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం జరిగింది.
కేవలం తెలంగాణను పన్నులు కట్టేందుకే బిజెపి కేంద్ర ప్రభుత్వం వినియోగించుకుంటోంది..
కేంద్ర బడ్జెట్ తీరుపై ఆదిలాబాద్ లో నిరసన కార్యక్రమం.. కేంద్ర ప్రభుత్వం పై
ధ్వజమెత్తిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నల్ల బ్యాడ్జీలు జెండాలతో నిరసన వ్యక్తం చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు



బిఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పార్లమెంటులో కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్ అటు తెలంగాణ రాష్ట్రానికి, ఇటు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి తీవ్ర అన్యాయాన్ని మిగిల్చిందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంపై బిజెపి కేంద్ర ప్రభుత్వ పక్షపాతాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు, జెండాలతో నిరసన ర్యాలీగా బయలుదేరి జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ చౌక్ లో అంబెడ్కర్ విగ్రహానికి మెమోరాండం శ్రీకాంత్ రెడ్డి సమర్పించారు. మోడీ, బిజెపి లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కక్ష్యపూరిత వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని అన్నారు. కేవలం కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు,ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని, బీహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బీజేపీకి 4 గురు ఎమ్మెల్యేలు ఒక ఎంపీని ఇచ్చినా కూడా ఇక్కడి ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఆదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదు, సీసీఐ ఫ్యాక్టరీ తెరిపించటం కానీ, విమానాశ్రయం ఏర్పాటు చేయటం కానీ ,రైల్వే అభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, నవీన్ రెడ్డి, నరసింహ చారి, అనుముల ఉషన్న ,జుబేదా, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేశ్వర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి , అబిబ్ ,వసీం,అలీం,ప్రవీణ్,ఖమర్ బేగం, ప్రభాకర్,సురేష్,గౌతమ్,సుభాష్,రాజేందర్ ,ఫేరోజ్,కిరణ్, శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంచార చేపల విక్రయ వాహనం ను ప్రారంభించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా





ఇందిరా మహిళా శక్తి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సంచార చేపల విక్రయ వాహనం ను సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా ప్రారంభించారు.

అమృత్ తెలంగాణ: ఇందిరా మహిళా శక్తి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సంచార చేపల విక్రయ వాహనం ను సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం) పథకం క్రింద మంజూరు అయిన యూనిట్ స్థాపించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా పాలనాధికారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో సంచార చేపల అమ్మకం వాహనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సంచార చేపల అమ్మకం వాహనం సరస్వతీ మండలం స్వయం సహాయక సంఘ సభ్యురాలు తాప్రె సునీత కు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 4 లక్షలు సభ్యురాలు వాటా కాగా, 6 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జైనాథ్ లో చాపల అమ్మకాలు చాలా జరుగుతాయని అక్కడ దొరికే చేపలతో మంచి ప్రోడక్ట్ తయారు చేసి మొబైల్ వ్యాన్ ద్వారా అన్ని రకాల వంటలు తయారు చేసి లాభాలు పొందాలని అన్నారు. ప్రజలకు మంచి నాణ్యత తో కూడిన వంటలను అందజేసి లాభాలు పొందాలని అన్నారు. సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం 5 రోజుల పాటు సభ్యురాలి కి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాపారంలో మంచి రుచి గల కొత్త వంటకాలు తయారు చేసి వ్యాపారం చేయాలని తెలిపారు. DRDO శాఖాధికారులు సహకారం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో DRDO రవీందర్,, జిల్లా మత్స్య శాఖాధికారి , మండల సమైఖ్య సభ్యులు, apm, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సందర్భంగా వినతులు వెల్లువ



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్: ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరెట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా పాలనాధికారి రాజర్షి షా స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులు అధికసంఖ్యలో పాల్గొని వారి సమస్యలను దరఖాస్తు రూపం లో కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు అందించారు. వివిధ శాఖలకు సంబంధించి drdo, DPO, DWO, ఉపాధి, వ్యవసాయం, రెవెన్యూ, తదితర 78 దరఖాస్తులు వచ్చాయని, సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందించి తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, RDO వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి వేడుకల్లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు,



బాసర అమ్మవారిని దర్శించుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే



ఖానాపూర్ ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నిర్మల్ జిల్లా బాసర ఫిబ్రవరి 3 అమృత్ తెలంగాణ బాసర లో గల ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జ్ఞాన సరస్వతి అమ్మవారిని వసంత పంచమి సందర్భంగా దర్శించుకున్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, మరియు ఆసిఫాబాద్ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, కు ఘన స్వాగతం పలికిన ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి, . మాజీ శాసనసభ్యులు గారి వెంట భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, కీర్గుల్ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాజన్న, బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, రమేష్, మల్కన యాదవ్, మల్లయ్య యాదవ్, అనిల్ పాల్గొన్నారు

# టిబి నిర్మూలన వంద రోజుల కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిబి నిర్మూలన పై సమీక్షా నిర్వహించడం జరిగింది.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ :ఈ సందర్భంగా ఆన్ని శాఖలలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా పరీక్షలు జరగని పక్షంలో తెలపాలని టిబి వైద్యురాలు సుమలత అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. టీ.బీ. ముక్త్ భారత్" పై ప్రతిజ్ఞ నా రాష్ట్రంలో క్షయ వ్యాధిని నిర్మూలించడానికి ప్రజలలో టీ.బీ. పైన అవగాహన కల్పించేందుకు నా వంతు కృషిని చేసేందుకు నిశ్చయించుకున్నాను నా రాష్ట్రం లో క్షయవ్యాధి బారిన పడిన వ్యక్తులు మరియు కుటుంబాలు ఆరోగ్యవంతమైన, గౌరవప్రదమైన జీవితాలను గడపడానికి అత్యున్నతమైన సంరక్షణ మరియు మద్దతును కల్పిస్తానని హామీ ఇస్తున్నాను నా రాష్ట్రంలో టీ.బీ. ని నిర్మూలించడానికి ప్రజలతో ఎన్నుకోబడిన ప్రతినిధులు మరియు ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలతో కలిసి పని చేస్తానని హామీ ఇస్తున్నాను నా రాష్ట్రం లో టీ.బీ. నిర్మూలనకు దారితీసే "టీ.బీ. ముక్త్ భారత్ అభియాన్" టీ.బీ. హారేగా దేశ్ జీతేగా అనంతరం పైలెట్ ప్రజావాణి అన్ని మండలాల్లో ఎంపిడిఓ కార్యాలయంలో ఫెసిలిటీస్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజావాణి పైలెట్ ఫిబ్రవరి 6 వ తేదిన ఇంద్రవెల్లి, 7 తేదిన తలమడుగు మండలాల్లో పబ్లిక్ హియరింగ్ ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోషణ చర్చలో భాగంగా అన్ని మండలాల ప్రత్యేక అధికారులు అన్ని పాఠశాలలు, కళాశాలలు ఆకస్మికంగా తనిఖీ చేసి మెనూ, విద్యార్థుల ప్రత్యేక తరగతులు పై ఆరా తీయాలని , పదవ తరగతి, ఇంటర్ విద్యార్థుల కొరకు ఒక నెల ఫిబ్రవరి నెలలో ప్రత్యేకంగా సాయంత్రం స్నాక్స్ కు సంబంధించి నిధులు ప్రధానోపాధ్యాయులకు కేటాయించడం జరిగిందనీ, ఒక విద్యార్థికి 15 రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాయడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, RDO వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**Public Hearing Dates - Prajavani Pilot - Adilabad**

| Dates | Name of the Mandal | Location |
|---|---|---|
| 6th Feb | Indervelly | MPDO Office |
| 7th Feb | Talamadugu | MPDO Office |
| | | |
| 11th Feb | Gadiguda | MPDO Office |
| 11th Feb | Narnoor | MPDO Office |
| 11th Feb | Mavala | MPDO Office |
| 11th Feb | Tamsi | MPDO Office |
| | | |
| 12th Feb | Sirikonda | MPDO Office |
| 12th Feb | Echoda | MPDO Office |
| 12th Feb | Bazarhathnoor | MPDO Office |
| 12th Feb | Gudihathnoor | MPDO Office |
| | | |
| 13th Feb | Adilabad Rural | MPDO Office |
| 13th Feb | Bheempur | MPDO Office |
| 13th Feb | Neredigonda | MPDO Office |
| 13th Feb | Boath | MPDO Office |
| | | |
| 14th Feb | Bela | MPDO Office |
| 14th Feb | Jainath | MPDO Office |
| 14th Feb | Utnoor | MPDO Office |

# ఎమ్మెల్సీ అభ్యర్థులకే పట్టం కట్టండి.
# ఆదిలాబాద్ ఎన్నికల ఇంచార్జ్ పాయల్ శంకర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజి రెడ్డికి విద్యావంతులు పట్టం కట్టాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పాయల్ శంకర్ కోరారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉన్న పట్టబద్రుల అభ్యర్థి అంజిరెడ్డి ని గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకగా

ప్రజల ముందు ఉంటారని అన్నారు. బిజెపి సైతాంతిక భావజాలం ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యలకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కేంద్ర బడ్జెట్ లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్

అమృత్ తెలంగాణ: కేంద్ర బడ్జెట్ లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ఆదివారం మాట్లాడుతు కేంద్ర బడ్జెట్ లో ఆదివాసీలకు ఎలాంటి కేటాయింపులు పెంచకుండా గతంలో ఇచ్చిన దానికంటే మరింత తక్కువగా ఇవ్వడం సరికాదన్నారు కేంద్రం ఆదివాసీల అభివృద్ధినీ మరిచిందని అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని గోవింద్ నాయక్ ఆత్రం రాజేశ్వర్ ఊర్వత ఆనంద్ రావు ఆత్రం వసంత్ రావు వెడ్మ శేఖర్ లు మండిపడ్డారు



# ఫిబ్రవరి 14న ఆ స్కూళ్లకు సెలవు..

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:షబ్-ఎ-బరాత్(ముస్లింలకు పవిత్రమైన రాత్రి) సందర్భంగా ప్రభుత్వం ఫిబ్రవరి 14న సెలవు ప్రకటించింది. నెలవంక కనిపించడంతో ఆ రోజున షబ్-ఎ-బరాత్ నిర్వహించాలని మతపెద్దలు ఖరారు చేశారు.

అయితే ఇది సాధారణ సెలవుదినం కాకుండా ఆప్షనల్ హాలిడేగా పేర్కొంది. ఫిబ్రవరి 14న కొన్ని పాఠశాలలకు సెలవు ఉండగా మరికొన్ని మైనారిటీ స్కూళ్లు మరుసటి రోజు సెలవు పాటిస్తాయి. దీంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఆప్షనల్ హాలిడే వర్తించనుంది.

## తెలంగాణ గ్రాడ్యుయేట్, టీచర్స్ నియోజక వర్గాల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి సోమవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.





తెలంగాణ గ్రాడ్యుయేట్, టీచర్స్ నియోజక వర్గాల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి సోమవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ , మెదక్, అదిలాబాద్ పట్ట భద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల అధికారి గా కలెక్టర్, సహాయ రిటర్నింగ్ అధికారులు గా RDO అదిలాబాద్, ఉట్నూర్ లు గా ఉండడం జరుగుతుందని , ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవులు కారణంగా నామినేషన్లు స్వీకరించడం జరగదని, ఈనెల 11న నామినేషన్ల పరిశీలన,13 న నామినేషన్ ల ఉపసంహరణ ఉంటుందని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని, మార్చ్ 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి తూ.చ తప్పకుండా పాటించాలని ,ర్యాలీలు, సమావేశాలు, సభలు తదితర వాటికి ముందస్తు అనుమతి తీసుకోవాలని .అన్నారు. తెలంగాణ గ్రాడ్యుయేట్ మరియు టీచర్స్ నియోజకవర్గాల శాసనమండలికి ద్వైవార్షిక ఎన్నికలు మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ గ్రాడ్యుయేట్ మరియు టీచర్స్ నియోజకవర్గాలు – ఆదిలాబాద్ జిల్లా – ఎన్నికల సమయంలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో వివిధ కార్యకలాపాల కోసం నోడల్ అధికారుల నియామకం– ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. నియమించబడిన నోడల్ అధికారి పేరు ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ ఎ.శ్రీనివాస్, పోలీసు నోడల్ అధికారి శ్రీనివాస్, MCC యాక్టివిటీస్ జితేందర్, ఎక్స్ పెండేచర్ మానిటరింగ్ మోహన్, బ్యాలెట్ పేపర్/ పోస్టల్ బ్యాలెట్ రవీందర్, మీడియా నోడల్ అధికారి తిరుమల, అబ్జర్వర్ వెంకటేశ్వర్లు మోడల్ ప్రవర్తనా నియమావళి మోడల్ ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయడం కోసం సీజర్ మరియు నగదు మరియు ఇతర వస్తువుల విడుదల కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం జిల్లా ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏ (2) అన్ని మోడల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు మరియు సంబంధిత ఫిర్యాదులకు హాజరు కావడానికి ఏ (2) ఏర్పాటు చేయబడ్డాయి, (బి) బెదిరింపులు, బెదిరింపులు, సంఘవిద్రోహ ఎలిమెంట్‌ల కదలికలు, మద్యం, ఆయుధాలు మరియు మందుగుండు సామగ్రి మరియు పెద్ద మొత్తంలో నగదుకు సంబంధించిన ఫిర్యాదులకు హాజరవుతారు. ఓటర్లకు లంచం ఇవ్వడానికి, లంచం వస్తువులను నగదు లేదా వస్తు రూపంలో పంపిణీ చేయడం మొదలైనవి జిల్లాలో పనిచేస్తున్న MPDOలు మరియు మున్సిపల్ కమీషనర్‌లను జిల్లా మొత్తం కవర్ (17) మండలాలు మరియు (1) మున్సిపాలిటీలో మోడల్ కోడ్ కండక్ట్ ఆఫీసర్‌లుగా నియమించారు మరియు జిల్లాలో మోడల్ ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయడానికి వారికి సూచనలు ఇవ్వబడ్డాయి. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, తెలంగాణ, హైదరాబాద్ మోడల్ ప్రవర్తనా నియమావళిని మెమో.నెం.214/Elecs.A/A1/2025–6, తేదీ: 29.01.2025 ద్వారా పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, RDO వినోద్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా కొనగుతున్నాయి.

## ఈరోజు ఉదయం జ్ఞాన సరస్వతి, మహాలక్ష్మి, మహంకాళి అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజల నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.





అమృత్ తెలంగాణ బాసర న్యూస్ బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా కొనగుతున్నాయి. ఈరోజు ఉదయం జ్ఞాన సరస్వతి, మహాలక్ష్మి, మహంకాళి అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజల నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వసంత పంచమి వేడుకల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీ అవినాశ్ కుమార్, వసంత పంచమి వేడుకల ప్రత్యేకాధికారి, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ఇంచార్జి ఈవో సుధాకర్, ఇతర అధికారులు వేడుకలను పర్యవేక్షిస్తున్నారు.

# ఆదిలాబాద్ కు కేంద్రమిచ్చింది గుండు సున్నా..కందిశ్రీనివాస రెడ్డి

- బడ్జెట్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులతో ధర్నా
- నల్ల కండువాలు ధరించి నిరసన
- కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్ నుండి ర్యాలీ
- బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- బడ్జెట్ ప్రతుల దహనం







ఆదిలాబాద్ :కేంద్రం బడ్జెట్ లో ఆదిలాబాద్ కు గుండు సున్నా ఇచ్చిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పై విమర్శలు కురిపించారు. టీపీసీసీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నల్ల కండువాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీ తీసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేసారు.స్థానిక బీజేపీ ఎంపీ ,ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినదించారు. అనంతరం బడ్జెట్ ప్రతులను దహనం చేసారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన తాజా బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. ఆదిలాబాద్ ప్రజలు నలుగురు ఎమ్మెల్యేలను ఒక ఎంపీ ని ఓట్లేసి గెలిపిస్తే ఏం చేశారని మండిపడ్డారు. జిఎస్టి రూపంలో ప్రజలను పీల్చి పిప్పిచేసి వసూలు చేసిన కోట్లాది రూపాయలకు బదులుగా బడ్జెట్లో గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు.బడ్జెట్ ఆదిలాబాద్ నుండి కేంద్రానికి ఎంత వెళ్లింది బదులుగా కేంద్రం ఆదిలాబాద్ కు తిరిగి ఏమిచ్చిందో బహిరంగా చర్చకు తాను సిద్ధమని ఇక్కడి ఎంపీ, ఎమ్మెల్యే సిద్ధమా అని ప్రశ్నించారు.జిల్లా వాసుల చిరకాల వాంఛ అయిన అదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్ ,సీసీఐ పునరుద్ధరణ , విమానాశ్రయ ఏర్పాటు , టెక్స్ టైల్ పార్క్ లాంటి అభివృద్ధి పనులకు బడ్జెట్ లో నిధులు కేటాయించ లేదన్నారు. ఇది ఆదిలాబాద్ కు జరిగిన తీవ్ర అన్యాయంగా ఆయన పరిగణించారు . బడ్జెట్ లో మార్పులు చేర్పులు చేసి ఆదిలాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. బడ్జెట్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లాకు నిధులు తీసుకు రావడంలో ఇక్కడ ఆ పార్టీ నుండి గెలిచిన ఎంపీ ఎమ్మెల్యేలు విఫలమయ్యారని మండి పడ్డారు. జిల్లా ప్రజలు మంచి జరుగుతుందని నమ్మి ఓట్లేసి గెలిపిస్తే కనీసం ఒక్క పనికి కూడా నిధులు తేలేదన్నారు . ఫెయిల్యూర్ కి నైతిక బాధ్యత వహించి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బీజేపీ ఎంపీ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పటేల్,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,బేల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫైజల్లా ఖాన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,కౌన్సిలర్లు ఆవుల వెంకన్న,కలాల శ్రీనివాస్,బండారి సతీష్,సంద నర్సింగ్,యెల్మెల్వార్ రామ్ కుమార్, భూమన్న,జాఫర్ అహ్మద్,నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, ఎం. ఏ షకీల్,కిజర్ పాషా, మొహమ్మద్ రఫీక్,ఎం.ఏ కయ్యూమ్,అల్చెట్టి నాగన్న,బండి దేవిదాస్ చారి,యెల్టి భోజా రెడ్డి,నానాజీ పటేల్ వైద్య,ఇజ్జగిరి సంజయ్ కుమార్,మానే శంకర్, ప్రభాకర్,సాహెబ్రావు, శ్రీ రామ్,అతిక్ ఉర్ రహమాన్, మహిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ,దేశెట్టి ప్రభావతి,నల్వాల సుమ,రమ,మంథకిని,అఫ్రోజ భారీ సంఖ్యలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్.... మీ పోలీస్.

## భక్త జన సంద్రం బాసర అమ్మవారి క్షేత్రం










అమృత్ తెలంగాణ బాసర న్యూస్ జిల్లా ఎస్పీ జానకిషర్మిల నిఘాలో బాసర ఆలయం...ఇవాళ భక్తుల రద్దీ కి అనుగుణంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీసులు... తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి తరలి వచ్చిన భక్తులు.. నేడు అమ్మవారి జన్మదినం వసంత పంచమి కావడంతో భారీగా అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు... వేకువ జామున అభిషేకం అనంతరం సరస్వతి అమ్మవారి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వైదిక బృందం.నాలుగు అక్షరాభ్యాస మండపాలలో తమ చిన్నారులకు అక్షర శ్రీకర పూజలు నిర్వహిస్తున్న తల్లిదండ్రులు... వేకువ జామున నాలుగు గంటల నుండి ప్రారంభమైన అక్షర శ్రీకార పూజలు...మిగతా అర్జిత సేవలన్నీ రద్దు.. ఉదయం 2 గంటలకే బాసర చేరుకున్న నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి... నిర్మల్ అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ లతో కలసి గోదావరి ఘాట్ లు, క్యూలైన్ లు,అక్షరాభ్యాస మండపాలు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా దగ్గరుండి భక్తులకు శాంతి భద్రతా లోపం ఏర్పడకుండా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పి... జానకీ షర్మిల.

# అదిలాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా పతంగే బ్రహ్మానంద్





భారతీయ జనతా పార్టీ- తెలంగాణ

సంఘటన పర్వ 2024

భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన పర్వ 2024 ఎన్నికలనియమావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి శ్రీ ఎండల లక్ష్మీనారాయణ గారు కింది పేరును జిల్లా అధ్యక్షునిగా నియమించారు.

| # | జిల్లా పేరు | జిల్లా అధ్యక్షుని పేరు |
|---|---|---|
| 1 | ఆదిలాబాద్ | శ్రీ పతంగి బ్రహ్మానంద్ |

తేదీ: 02-02-2025


బస్వాపురం లక్ష్మీనరసయ్య
జిల్లా ఎన్నికల అధికారి

ప్రతులు
రాష్ట్ర ఎన్నికల అధికారి
రాష్ట్ర ఎన్నికల సహాఅధికారి
రాష్ట్ర ప్రభారీ & సహప్రభారీ
రాష్ట్ర అధ్యక్షులు & రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన వర్క్ ఎన్నికల నియమావళి ఆధారంగా జిల్లాఎన్నికల అధికారి శ్రీ బస్వాపురం లక్ష్మీనరసయ్య హైదరాబాద్ లో వారి చేతుల మీదుగా జిల్లా అధ్యక్షుడిగా నియామక పత్రాలను స్వీకరించారు నాపై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చిన రాష్ట్ర నాయకులకు మరియు పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అదిలాబాద్ శాసనసభ్యులు పాయల శంకర్ మరియు జిల్లా నాయకులకు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలియజేశారు

## విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలో నర్సాపూర్ జి పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయునితో పాటు ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలో నర్సాపూర్ జి పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయునితో పాటు ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులు రావడంతో నర్సాపూర్ జి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయునితో సహా ఇద్దరు ఉపాధ్యాయులను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై శాఖా పరమైన విచారణ కొనసాగుతుందని, ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. కాగా ఈ ఘటనపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER : : NIRMAL
Present: -P.Rama Rao, M.A.,

Rc.No. B6/ESST/Spl/2025-(1) Dated. 02.022025

Sub: School Education-DEO Nirmal – Adverse News published in print Media complaints received against Sri.S.Mohan Rao, SA (English) ZPSS Narsapur G, MP Narsapur G on his Misbehavior with Girl Students – Suspension of Sri.S.Mohan Rao, SA (English),ZPSS Narsapur G, MP Narsapur G– orders issued.

Ref:
1. Report of the HM ZPSS Narsapur G MP Narsapur GLr.No.165/Disciplinary/ 2025 dt.01.02.2025.
2. Representations of the parents of 10th class students dated:30.01.2025.
3. Adverse News Published in local news papers dated 02.02.2025.
4. Representation of SCST TU-Telangana, Nirmal district Dated 02.02.2025.
5. Representation of TSPTA DISTRICT PRESIDENT & GEN.SEC-Telangana, Nirmal district Dt. 02.02.2025.
6. District Collector, Nirmal Procs Rc.No. /2025 Dt:-02.02.2025.
7. Enquiry report of the Committee members, Nirmal Lr.Rc.No.Spl/Inquiry/2025 Dated:-02.02.2025.

@@@

Whereas, it has come to the notice of the undersigned, the competent authority i.e.District Educational Officer, Nirmal,that Sri.S.Mohan Rao, SA (English), ZPSS Narsapur G, MP Narsapur G, misbehaved with girl students at ZPSS Narsapur G, MP Narsapur G, and an adverse news article regarding the incident was published in local daily newspapers on 02.02.2025.

On the basis of the above, a preliminary report has been obtained from the Headmaster, vide ref. 1. The Headmaster has reported that Sri.S.Mohan Rao, SA (Eng), misbehaved with girl students and subsequently apologized to the parents, assuring that such mistakes will not occur again. Therefore, the Headmaster has requested that the undersigned take appropriate action in this matter.

Further, the Committee members constituted for enquiry have reported vide ref.6th cited that it has been proved that the above teacher misbehaved with the girl students and in light of the seriousness of the allegations, the disciplinary action on against him is deemed necessary to uphold the integrity of the school and security of girls.

Considering that his continued presence in the school may prejudice the inquiry, and after careful consideration of the available material and the circumstances of the case, the undersigned is satisfied that such behavior tarnishes the reputation of the teaching profession and the school. Consequently, it is deemed necessary to place Sri.S.Mohan Rao, SA (English), ZPSS Narsapur G, under suspension in the public interest.

Now, therefore, in exercise of the powers conferred by Sub-rule (1) of Rule 8(C) of the Andhra Pradesh Civil Services (CCA) Rules, 1991, and based on the aforementioned reasons, Sri.S.Mohan Rao, SA (English), ZPSS Narsapur G, MP Narsapur G, is hereby placed under suspension with immediate effect, pending detailed inquiry and disciplinary action.

He is eligible for subsistence allowances during the period of his suspension as per rule (FR 53).

The receipt of the proceedings should be acknowledged.

District Educational Officer
Nirmal

To,
Sri.S.Mohan Rao, SA (English), ZPSS Narsapur G, Mdl:-Narsapur G (through the HM concerned)
Copy to the Head Master, ZPSS, Narsapur G, Mdl:-Narsapur G.
Copy to the Mandal Educational Officer, MP:-Narsapur G
Copy farwarded to the District Women & Child Welfare Officer, Nirmal
Copy to the STO/ATO /DTO concerned.
Copy submitted to the Regional Joint Director of School Education, Warangal for favour of kind information.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



కుబీర్ :అమృత్ తెలంగాణ: మహారాష్ట్ర లోని భోకర్ నుంచి తెలంగాణా రాష్టంలోని నిర్మల్ జిల్లా కుబీర్ మండలానికి అక్రమంగా మహారాష్ట్ర మద్యం సీసాలు తరలిస్తుండగా సోమవారం పట్టుకోవడం జరిగింది. కుబీర్ ఎస్ ఐ రవీందర్ తెలపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర లోని చికిలి గ్రామానికి చెందిన ర్యపాన్ వార్ శ్రీనివాస్ అనే వ్యక్తి మహారాష్ట్ర లోని భోకర్ నుంచి కుబీర్ వైపుకు టవేరా వావహనం లో అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను తెలంగాణ సరిహద్దు అయినా సిరిపెల్లి చెక్ పోస్ట్ వద్ద కుబీర్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మహారాష్ట్ర నుంచి నెంబర్ ఎం హెచ్ 20 సి ఎస్ 7241 టవేరా లో తరలిస్తున్న వాహనాన్ని అపి తనిఖీ చేయగా అందులో 17.64లీటర్లు మద్యం సీసాలు ఉండగా దాని విలువ సుమారు 20000 ఉంటుందని అన్నారు. దింతో కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ రవీందర్ తెలిపారు.

# పసి కాయంపై పశు గాయం..



సత్తెనపల్లి :అమృత్ తెలంగాణ: .అల్లారుమద్దుగా చూసుకోవడం అటుంచితే ముద్ద అన్నం పెట్టడానికి కూడా ఆ తల్లికి చేతులు రాలేదు. పసి దేహంపై పశువులా వాతలు పెట్టడం.. ఒక తల్లికి ఇది ఎలా సాధ్యం అనేంతగా ఆమె చర్యలు విస్మయానికి గురి చేశాయి. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని చిన్నారి కుమార్తెను అట్లకాడతో వాతలు పెట్టి హింసించడమే కాకుండా అన్నమూ పెట్టకుండా వీధిన పడేసిన ఘటన సత్తెనపల్లి పట్టణంలో కలకం రేపింది. గుంటూరుకు చెందిన మాధవి భర్త నాలుగేళ్ల కిందట చనిపోయాడు. దీంతో తన ఆరేళ్ల కుమార్తెతో కలిసి సత్తెనపల్లిలోని ఓ అద్దె ఇంట్లో కొన్ని నెలలుగా మాధవి నివాసం ఉంటోంది. ఈ క్రమంలో మాధవి మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకోగా అందుకు ఇల్లు అద్దెకిచ్చిన మహిళా సహకరిస్తోంది. తన చర్యలకు కుమార్తె అడ్డుగా ఉందని భావించిన మధవితోపాటు ఇంటి ఓనర్ అయిన మహిళ సైతం బాలికను చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఐదు రోజులుగా అన్నం పెట్టలేదు. ఆకలేస్తోందని అడిగితే ఒళ్లంతా అట్లకాడతో వాతలు పెట్టారు. తీవ్రంగా కాలిన గాయాలతో అల్లాడిన చిన్నారి వేధిస్తున్న గాయాలతోపాటు ఆకలితో కడుపు మాడుతుండడంతో రైల్వేస్టేషన్ రోడ్డులోని చెత్తకుప్పల వెంట పదార్థాలు ఏరుకుని ఆకలి తీర్చుకునే ప్రయత్నం చేసింది. ఇది గమనించిన స్థానికుడొకరు 1098కి ఫిర్యాదు చేయగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్ చిన్నారి ఇంటికెళ్లారు. ఇది గమనించిన ఇంటి ఓనర్ తన పెంపుడు కుక్కను వారిపైకి ఉసిగొల్పింది. మాధవికి పెళ్లే కాలేదని, ఆమెకు కూతురు ఎక్కడిదని బుకాయించింది. దీంతో వారిద్దర్నీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా కుమార్తె ఉన్నట్లు అంగీకరించారు. చిన్నారిని అధికారులకు కనిపించకుండా దుస్తులు పెట్టే ర్యాక్‌లో దాచినట్లు చెప్పగా పోలీసులెళ్లి పాపను కాపాడి తీసుకొచ్చారు. బాలిక శరీరంపై ఉన్న వాతలు, దెబ్బలు చూసిన పోలీసులు, ఐసిడిఎస్ సిబ్బంది విస్మయానికి గురయ్యారు. వెంటనే బాలికను నరసరావుపేటలోని శిశు సంరక్షణ కేంద్రానికి తరలించి కేసు నమోదు చేశారు.

# పలాస రైల్వే స్టేషన్ ను పరిశీలించిన భువనేశ్వర్ రైల్వే జనరల్ మేనేజర్



పలాస (శ్రీకాకుళం)అమృత్ తెలంగాణ: పలాస రైల్వే స్టేషన్ ను భువనేశ్వర్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్ సోమవారం ఉదయంపరిశీలించారు. అనంతరంపలాస ఎమ్మెల్యే గౌతు శిరీషఆయన్ని మర్యాద పూర్వకంగా కాశీబుగ్గ రైల్వే వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. విభిన్న ప్రతిభ వంతులకు స్టేషన్ లో బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేయాలని కోరారు. పలాస, మందస రోడ్, పూండి రైల్వే స్టేషన్ పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఆమెతో పాటుఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జబాబూరావుటిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పివితల్ రావులడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ ాలి కృష్ణారావు డొక్కరి శంకర్ కొరికాన శంకర్ పాల్గొన్నారు.

# తిరుపతిలో ఉద్రిక్తత - డిప్యూటీ మేయర్ ఎన్నికలు వాయిదా



తిరుపతి : అమృత్ తెలంగాణ:.తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో ఎన్నికలు బుధవారానికి వాయిదాపడ్డాయి.ఓటింగ్ కోసం వచ్చిన తమపై కూటమినేతలు దాడిచేశారనితిరుపతి ఎంపీ గురుమూర్తి ఆరోపించారు. కార్పొరేటర్లు వస్తున్న బస్సుపై కూటమి నేతలు దాడి చేసి తమను అడ్డుకున్నారని చెప్పారు. బస్ టైర్లకు గాలి తీసేసి, తాళాలు లాక్కుని తమ కార్పొరేటర్లను బలవంతంగా తీసుకెళ్లడానికిప్రయత్నించారన్నారు. అయినప్పటికీ పోలీసులు చూస్తూ ఉండిపోయారని ఎంపీ ఆరోపించారు. ఉద్రిక్తతల నడుమ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికలను అధికారులు బుధవారానికి వాయిదా వేశారు. వైసిపి కార్పొరేటర్లు చాలామంది కిడ్నాప్ గురి కావడం, ఓటింగ్‌కు రానివ్వకుండా కూటమి ప్రభుత్వం నేతలు అడ్డుకోవడంతో ఎన్నికలు ఆగాయి. సహజంగా 26 మంది కార్పొరేటర్లు ఉంటే ఎన్నికలు జరుగుతాయి. కానీ కేవలం 23 మంది మాత్రమే కార్పొరేటర్లు ఉండడం వల్ల డిప్యూటీ మేయర్ ఎన్నికలు వాయిదాపడ్డాయి.

# కేతిరెడ్డి పెద్దారెడ్డి గృహ నిర్బంధం



యల్లనూరు (అనంతపురం) అమృత్ తెలంగాణ: .తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తిమ్మంపల్లిలోని తన స్వగృహం0 లో సోమవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి నియోజకవర్గం లోని తన స్వగఅహానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుపడుతున్నారని ఇటీవల కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. దీంతో కోర్టు ఉత్తర్వుల మేరకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఫిబ్రవరి 3న తాడిపత్రి కి వెళుతున్నట్లు ప్రకటించారు. దీంతో ఈరోజు తన నివాసం నుండి తాడిపత్రి కి బయలుదేరుతున్న విషయం తెలుసుకున్న సింగనమల నియోజకవర్గ సిఐ, పుట్లూరు సిఐ సత్యబాబు సుమారు 200 మంది పోలీసులతో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి కి నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అవరోధాలు ఎన్ని కలిగించిన తాడిపత్రి కి వెళ్లకుండా అడ్డుకోలేరని అన్నారు. చట్టం పై గౌరవం ఉందన్నారు. ఏదో ఒక రోజు వస్తుందని అప్పుడు తాడిపత్రి కి వెళ్లకుండా తనను

# బీచ్ లో తెలుగమ్మాయి వేరే లెవెల్ గ్లామర్ షో!



అప్పటి నుంచి వరుస ఆఫర్లు అందుకుని బిజీ బిజీగా గడుపుతోందనే చెప్పాలి. తెలుగమ్మాయి జ్ఞానేశ్వరి కంద్రేగుల గురించి అందరికీ తెలిసిందే. షార్ట్ ఫిల్మ్స్ చేసుకుంటూ తన కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆమె.. యాంకర్ ప్రదీప్ పెళ్లి చూపులు షోతో లైమ్ లైట్ లోకి వచ్చింది అమ్మడు. సెన్సేషనల్ బ్యూటీగా మారిపోయింది. అప్పటి నుంచి వరుస ఆఫర్లు అందుకుని బిజీ బిజీగా గడుపుతోందనే చెప్పాలి. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో సందడి చేస్తుంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఫుల్ యాక్టివ్ గా తన ఫాలోవర్స్ ను భారీ పెంచుకుంటోంది బ్యూటీ. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ విషయాతోపాటు గ్లామరస్ పిక్స్, వీడియోలను ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. కొంతకాలంగా అందాలను వేరే లెవెల్ లో అందాలు ఆరబోస్తోంది. జ్ఞానేశ్వరి స్కిన్ షోకు కుర్రాళ్లంతా మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం. ఆమె పిక్స్.. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గానే ఉంటాయి. దీంతో తన క్రేజ్ పెంచుకుంటూనే ట్రెండింగ్ లో ఉంటోంది అమ్మడు. తాజాగా అదిరిపోయే పిక్స్ ను షేర్ చేసింది జ్ఞానేశ్వరి కంద్రేగుల. ఫేమస్ టూరిస్ట్ స్పాట్ అయిన బీచ్ లో బోటు షికారు చేస్తూ కనిపించింది. గ్రీన్ కలర్ బికినీ వేసుకున్న అమ్మడు.. పోజ్ కేక పుట్టించేలా ఉంది. థైస్ అండ్ స్కిన్ షో అయితే మైండ్ బ్లాకే. ఎక్స్ప్రెషన్స్ కూడా ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రస్తుతం తెలుగమ్మాయి కొత్త పిక్స్ నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి. అందరినీ అట్రాక్ట్ చేస్తున్నాయి. నెటిజన్లు కూడా పిక్స్ సూపర్ అని కామెంట్లు పెడుతున్నారు. లైకులు కొడుతూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. థైస్ షో అదిరిపోయిందని చెబుతున్నారు. రోజు రోజుకు అమ్మడు గ్లామర్ గేట్లు ఎత్తేస్తున్నట్లు ఉందని చెబుతున్నారు. ఏదేమైనా నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు. రీ షేర్ చేస్తూ పిక్స్ ను ఇంకా వైరల్ చేస్తున్నారు.


# ప్రభాస్.. ప్రళయ కాల రుద్రుడు




ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. "ప్రళయ కాల రుద్రుడు! త్రికాల మార్గదర్శకుడు !! శివాజ్ఞ పరిపాలకుడు !!!" అనే క్యాప్షన్ పోస్టర్‌పై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కన్నప్ప సినిమా గురించి గత కొద్ది రోజులుగా మంచి హైప్ క్రియేట్ అవుతోంది. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్, అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. ఈ సినిమాలో టాలీవుడ్, బాలీవుడ్, మలయాళం, తమిళ ఇండస్ట్రీలకు చెందిన అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రాచీన భారతీయ కన్నప్ప కథాంశం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ కూడా సినీ ప్రేమికుల్లో భారీ ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ఇతర పోస్టర్స్ ప్రేక్షకులను ఆకట్టుకోగా, తాజాగా మరో కీలక అప్డేట్ వచ్చింది. ఈ సినిమా భారీ తారాగణంతో రూపొందుతోంది. మంచు విష్ణు టైటిల్ రోల్ లో కనిపించనుండగా, బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, మలయాళ మెగాస్టార్ మోహన్ లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్, మధు, అర్పిత రాంకా, సంపత్ రాజ్, దేవరాజ్, బ్రహ్మానందం, సప్తగిరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మాతగా వ్యవహరిస్తుండగా, ముకేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్ మరియు టెక్నికల్ స్టాండర్డ్స్ ని అమలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అప్డేట్ వచ్చింది. రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమాలో రుద్ర అవతారంలో కనిపించనున్నాడు. ఈరోజు విడుదలైన కొత్త పోస్టర్‌లో ప్రభాస్ అత్యంత పవర్‌ఫుల్ లుక్‌లో దర్శనమిచ్చాడు త్రిశూలం చేతబట్టి, గంభీరమైన శివతాండవం భంగిమలో కనిపిస్తున్న ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. "ప్రళయ కాల రుద్రుడు! త్రికాల మార్గదర్శకుడు !! శివాజ్ఞ పరిపాలకుడు !!!" అనే క్యాప్షన్ పోస్టర్‌పై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభాస్ ఈ సినిమాలో నందీశ్వరుడి పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన లుక్ చూసిన వెంటనే ఆడియెన్స్‌లో భారీ హైప్ క్రియేట్ అయింది. గతంలో టాలీవుడ్‌లో ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు చాలా తక్కువగా తెరకెక్కాయి. అయితే కన్నప్ప సినిమాలో ప్రభాస్ లుక్ చూసిన తర్వాత ఈ సినిమా మంచి హైప్ కలిగి ఉండేలా ఉంది. టీజర్, ఇతర అప్‌డేట్స్ తోనే సినిమాపై అంచనాలు పెరిగిన నేపథ్యంలో, ఈ రుద్ర లుక్ పోస్టర్ మరోసారి సినిమాకు పబ్లిసిటీని పెంచింది. కన్నప్ప సినిమా ఏప్రిల్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రాచీన భారతీయ సంస్కృతిని, భక్తి, యుద్ధ శౌర్యాన్ని కలిపి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్‌ను ప్రతీ సోమవారం విడుదల చేస్తూ వస్తున్నారు. కన్నప్ప కథలో ఉన్న మైథలాజికల్ ఎలిమెంట్స్, ప్రభాస్ వంటి స్టార్ హీరోల పాత్రలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉన్నాయి. ప్రస్తుతం బెంగుళూరు, చెన్నైలో షూటింగ్ కార్యక్రమాలు చివరి దశకు చేరుకోగా, త్వరలో సినిమా మిగతా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుకానున్నాయి. ఈ ప్రాజెక్ట్ తెలుగు ఇండస్ట్రీలో అత్యంత హైప్ క్రియేట్ చేస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలుస్తోంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# లేడీ డాన్ గా సీనియర్ బ్యూటీ!



నటిగా తానో బ్రాండ్ అని బాలీవుడ్ లో ఎప్పుడో ముద్ర వేసింది. హాలీవుడ్ లో సైతం అమ్మడు సత్తా చాటింది బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషీ ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న సంగతి తెలిసిందే. ఎలాంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేయగల నటి. యాక్షన్ , థ్రిల్లర్, ఎమోషనల్ డ్రామా ఇలా రకరకాల బ్యాక్ డ్రాప్ లో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించింది. నటనతో విమర్శకుల ప్రశంసలందుకుంది. నటిగా తానో బ్రాండ్ అని బాలీవుడ్ లో ఎప్పుడో ముద్ర వేసింది. హాలీవుడ్ లో సైతం అమ్మడు సత్తా చాటింది. చిన్న రోల్ అయినా? డెబ్యూతోనే ప్రశంసలందుకుంది. తాజాగా హ్యూమా ఖురేష్ మరో ప్రయోగానికి రెడీ అయింది. 'ఢిల్లీ క్రైమ్' సిరీస్ తో విలనీగా ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతోంది. 'ఢిల్లీ క్రైమ్' సిరీస్ మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడా సిరీస్ నుంచి థర్డ్ పార్ట్ మొదలవుతుంది. దీనిలో భాగంగా హ్యూమా ఖురేషీని విలన్ పాత్రలో నటించే అవకాశం వచ్చింది. రిచీ మెహతా విలన్ పాత్రకు హ్యూమా అంగీకరిస్తుందా? లేదా? అన్న సందేహంతోనే వెళ్లింది. కానీ పాత్ర విన్న వెంటనే హ్యూమా ఒప్పుకున్న విషయం వెలుగులోకి వచ్చింది.

# అవకాశాల కోసం రెండేళ్ల పాటూ ఆఫీసుల చుట్టూ తిరిగా: నిధి అగర్వాల్



ఈ రెండు సినిమాల్లోనూ హీరోయిన్ గా నటించే అవకాశం అందుకుంది లక్కీ గర్ల్ నిధి అగర్వాల్. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ చేస్తున్న హర్రర్ కామెడీ ది రాజా సాబ్. ఈ రెండు సినిమాల్లోనూ హీరోయిన్ గా నటించే అవకాశం అందుకుంది లక్కీ గర్ల్ నిధి అగర్వాల్. ఈ రెండు సినిమాలూ పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కుతున్నవే. అయితే నిధి అంత ఈజీగా హీరోయిన్ అయిపోలేదట. చిన్నప్పటి నుంచి తనకు సినిమాలంటే ఇష్టముండటంతో అప్పటినుంచే సినిమాలు ఎక్కువగా చూసేదట. దీపికా పదుకొణెను చూసి తాను కూడా సినిమాల్లో నటించాలనుకుందట నిధి. అయితే ఆ విషయాన్ని ఇంట్లో చెప్తే ముందు చదువుకో, తర్వాత సినిమాల గురించి ఆలోచించొచ్చాన్నారట. చదువు అయిపోయాక నిధిని తన తండ్రి బిజినెస్ లో భాగం చేయాలనుకున్నాడట. కానీ తనకు హీరోయిన్ అవాలని ఉండటంతో ఆ దిశగా తన తండ్రి ఆమెను ప్రోత్సహించినట్టు నిధి తెలిపింది. చదువయ్యాక ముంబై వెళ్లి సినీ అవకాశాల కోసం ట్రై చేసిన నిధి, ఫోటోలు పట్టుకుని ఎన్నో ఆఫీసుల చుట్టూ తిరిగినట్టు వెల్లడించింది. ఛాన్సులు ఇవ్వకపోయినా కొంతమంది పదేపదే తనను తిప్పుంచుకున్నారని నిధి ఈ సందర్భంగా చెప్పింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com